
"సుమతీ! వెళ్లక తప్పదా?"

ట్రావెలింగ్ బ్యాగ్ సర్దుకుంటున్న సుమతి వైపు దీపంగా చూస్తూ అన్నాడు శంకర్.

"వెళ్లకపోతే ఎట్లా? మా అన్నయ్య, వదిన ఏమైనా అనుకుంటారు"

"ఏమనుకుంటారు? అదేమైనా పెళ్లా? గృహ ప్రవేశమా అనుకోవడా



# బోడి ఉద్యోగం

-వాణిశ్రీ

నికి? మీ అన్నయ్య కొడుకు బర్త్‌డే. అంతేకదా?''

"మీకేం తెలీదు. ఇటువంటప్పుడు వెళ్లకపోతే ఇక చుట్టరికాలేం మిగులుతాయి?''

"అబ్బా... అంతా ఫస్ట్ బర్త్‌డే గ్రాండ్‌గా చేసుకుంటున్నారు. బాగానే వుంది. ఆ చిన్నోడికి ఆరో బర్త్‌డే. వెళ్లకపోతేం ఏం?''

"ఆరో బర్త్‌డే ఆరోవేలు లాగా పనికిమాలిన ఫంక్షనంటారా?''

"నీతో పెద్ద చిక్కొచ్చిపడింది. నెలకి రెండుసార్లు ఏదో ఒక వంక పెట్టుకుని పుట్టింటికి పోతున్నావు. ప్లీజ్ సుమతీ! నా సంగతి ఆలోచించు. నిన్నొదిలి వుండలేకపోతున్నాను.''

"అబ్బా... ప్రేమ కారిపోతోంది. హోటల్లో తినలేకపోతున్నానని చెప్పండి.''

"సరే అదే అనుకో.''

"ఏదైనా కుదరదండీ. నెలకి రెండుసార్లన్నా పుట్టింటికెళ్లి మా అమ్మా నాన్నా, అన్నయ్య, తమ్ముడిని చూడకుండా ఉండలేకపోతున్నాను. ఐనా నేను వెళ్లేది ఏదో ఒక ఫంక్షనేకదండీ. వెళ్లకపోతే ముందు ముందు మనింటికి ఎవరొస్తారు?''

'ఏదోక ఫంక్షనా? ఎదురింటి మేనత్త కూతురికి అట్లతద్ది వాయినాలు తీరుస్తున్నారు, మేనమామ మనవరాలు పెద్దమనిషి అయింది, ఆవు ఈనింది. ఇటువంటి చెత్తేకదా' అనుకుంటూ పళ్లు కొరుక్కున్నాడు.

"బాగానే వుంది. నీతోపాటు నేనూ వస్తే చుట్టరికాలు బాగా దృఢంగా ఉంటాయి''

"మిమ్మల్ని రావొద్దని ఎవరన్నారు? దమ్ముంటే రండి చూద్దాం''

"ఏమన్నావ్?''

"దమ్ముంటే...''

"దమ్ముంటే కాదు, ఉద్యోగం వద్దనుకుంటే...''

"ఆ బోడి ఉద్యోగం... నెలంతా చాకిరీ చేస్తే పదివేలు రావు''

"మరందుకేనా హైదరాబాద్‌లో ఉద్యోగం చేసేవాడినే చేసుకుంటానని పట్టుబట్టావ్?''

"అప్పుడేం తెలుసు ఇరుకుగదిలో సంసారమని? ఇంటి అద్దెకే సగం జీతం పోతుందని?''

"ఇప్పుడు తెలిసిందిగా?''

"ఏం లాభం?''

"సర్లే...నీతో వాదనలెందుకు? నేనూ నీతోపాటే మీ పుట్టింటికి వస్తున్నాను. బోడి ఉద్యోగం పోతే పోయింది''

"అవును. మా నాన్న పది లారీల ఓనర్. ఆటోనగర్‌లో ఆయిల్ షాపు వుంది. ముప్పైమంది పని చేస్తున్నారు మా దగ్గర డ్రైవర్లు, క్లీనర్లు వగైరా. అందులో మీరొకరు'' అంది సుమతి.

శంకర్ పళ్లు కొరుక్కున్నాడు తనని డ్రైవర్లు, క్లీనర్లతో పోల్చినందుకు.

"సరే నా బట్టలు కూడా సర్దు. నైట్ ఎక్స్‌ప్రెస్‌కి టిక్కెట్లు రిజర్వు చేయించుకుని వస్తా'' అన్నాడు శంకర్ బయల్దేరుతూ.

సుమతి ముఖం మతాబాలా వెలిగిపోయింది.

***

సుమతి మేనల్లుడి బర్త్‌డే తరువాత తిరుగు ప్రయాణమవుతూ ఉండగా ఆమె తాతకి గుండెపోటు వచ్చి హాస్పిటల్‌లో చేర్పించారు. ఇల్లంతా హడావుడిగా ఉంది.

"తాతకి అలా ఉంటే ఎలా బయలుదేరుతాం చెప్పండి? అంతగా అయితే మీరు వెళ్లండి'' అంది సుమతి.

శంకర్ తల అడ్డంగా ఊపాడు.

"నీతోపాటే నేనూను. నేనొక్కడినీ వెళ్లే ప్రసక్తేలేదు. అంతా ఏమనుకుంటారు?'' అన్నాడు.


సుమతి సంతోషించింది తన పుట్టింటి వారిమీద భర్తకున్న ప్రేమకు.

మూడురోజుల తరువాత సుమతి తాత 'హరీ' అన్నాడు. పదిహేనురోజులు అంతా బిజీ.

చిన్న దినం, పెద్దకర్మ ఏర్పాట్లతో గడిచిపోయింది. శంకర్ కూడా ఇంట్లో వాళ్లతోనే గాక లారీ డ్రైవర్లు, వర్కర్లతోపాటు కలసిపోయాడు. చిన్నపనీ, పెద్దపనీ అని కాకుండా అంతా నెత్తినేసుకుని చేసాడు.

"ఏమయ్యా శేషగిరీ! మీ అల్లుడు ఇల్లరికమా?'' అని ఎవరో అడగనే అడిగారు సుమతి తండ్రిని.

"అబ్బే ఆదేంలేదండీ మా అల్లుడు అందర్లో కలసిపోతాడు. ఖాళీగా



## ఐదుగురు హీరోయిన్లు

కన్నడంలో హిట్టయిన 'ఆప్తరక్షక'కి (చంద్రముఖి-2) రీమేక్ అయిన ఈ తెలుగు చిత్రంలో వెంకటేష్‌తో అనుష్క, కమలినీ ముఖర్జీ, రిచాగంగోపాధ్యాయ, శ్రద్ధాదాస్, పూనమ్ కౌర్‌తోపాటు మరో హీరోయిన్ కూడా నటించవచ్చునని వార్తలు. పి.వాసు దర్శకత్వం వహించే ఈ సినిమా షూటింగ్ చాలావరకు బ్యాంకాక్‌లోని ఓ బిల్డింగ్‌లో చేయబోతున్నారని ఆల్రెడీ ఆ భవంతిని అద్దెకి తీసుకోవడం జరిగిందనీ సమాచారం.



కూర్చోవడం ఇష్టం ఉండదు'' అన్నాడు శేషగిరి.

"నిజమేనయ్యా... అసలు ఒకప్పుడు పెళ్లయ్యాక అల్లుడే అత్తగారింటికి కాపురానికి వచ్చేవాడంట. ఇంట్లో అందరితోనూ అల్లుకుపోతాడు కాబట్టే అల్లుడు అన్నారట. ఈ సాంప్రదాయం ఇప్పటికీ కేరళలో ఉందట. మాతృస్వామ్యమో ఏదో అంటారు'' అన్నాడాయన.

"ఔనా?'' అని ఆశ్చర్యపోయాడు శేషగిరి అల్లుడి వెనుక ఇంత అర్థం ఉందని తెలుసుకుని.

***

సుమతి తాత పెద్దకర్మ అయ్యాక ఆమె నాయనమ్మకి దిగులుతోనో ఏమో పక్షవాతం వచ్చింది.

ముసలామెను హాస్పిటల్‌లో పడేసారు. సుమతి మేనత్తలు చూసి పరామర్శించి పోయారుగానీ తల్లికి సేవలు చేయాలని మాత్రం ఎవరూ అనుకోలేదు.

ఎవరికి వాళ్లు వెళ్లిపోయారు. కూతుళ్లకి లేని ప్రేమ కోడళ్లకు ఏముంటుంది?

భారమంతా సుమతిపైనే పడింది.

నాయనమ్మ మెడలో కాసులపేరు తన తదనంతరం పెద్ద మనవరాలు సుమతికే ఇస్తానని ఎప్పుడో అన్నదట. నాయనమ్మ గుడ్‌లుక్స్‌లో ఉండడానికి సుమతి ఉండిపోయింది. అందులోనూ సుమతికి ఇంకా పిల్లలు లేకపోవడం అందరికీ అలుసుగా ఉంది.

"నీకేం సుమతీ! పిల్లల గొడవ లేదు. ఎన్నాళ్లున్నా ఏంకాదు. మాకు అలా కాదుగదా'' అని ఎటువాళ్లటు సర్దుకున్నారు.

'సంసారం చేస్తేకదా పిల్లలు పుట్టడానికి?' అని తనలో తను గొణుక్కున్నాడు శంకర్.

"ఏమండీ అల్లుడుగారూ! వచ్చి నెల దాటుతోంది. మీకు ఆఫీసులో ఇబ్బంది కాదూ?'' అన్నాడు శేషగిరి ఒకరోజు.

"ఇబ్బంది ఏముంది మామయ్యగారూ? పోతే పోతుంది బోడి ఉద్యోగం. అదేమైనా గవర్నమెంటు ఉద్యోగమా భయపడడానికి?'' అన్నాడు శంకర్ భార్యవైపు క్రీగంట చూస్తూ.

తను అన్నమాటలు తమకే భర్త అప్పజెప్పున్నట్లుగా అనిపించింది సుమతికి.

"మరైతే ఇంకేం? మా డ్రైవర్లు, క్లీనర్లతోపాటే మీరూనూ. ఇంట్లో ఉండి ఏం చేస్తారు? మావాడితోపాటు ఆటోనగర్ వెళ్లండి. కాలక్షేపంగా ఉంటుంది. కాస్త ఈ పనీ ఈ పనీ నేర్చుకుంటూ ఉండొచ్చు'' అన్నాడు శేషగిరి.

సుమతి ఏదో చెప్పబోయింది.

కానీ శంకర్ అందుకు అభ్యంతరం చెప్పకపోగా "అలాగే మామయ్యగారూ! ఇంట్లో నాక్కూడా బోర్ కొడుతోంది'' అన్నాడు.

***

మర్నాడు ఉదయం టిఫిన్ చేయగానే పెద్దబామ్మర్ది శీను "బావా! నువ్వు ఆటోనగర్ వస్తానన్నావంటగా? నాన్న చెప్పాడు. వస్తావా?'' అని కేక పెట్టాడు బైక్‌మీద కూర్చుని.

"ఆ...ఆ...వస్తున్నా'' అని హడావుడిగా డ్రెస్ చేసుకుని బయల్దేరాడు శంకర్.

రాత్రి పదింటికి తిరిగివచ్చాడు శంకర్. బట్టల నిండా ఆయిల్ మరకలు, జుట్టు రేగిపోయి ఉంది.

దుమ్ము కొట్టుకుపోయిన ముఖంతో ఉన్న భర్తను చూసి జాలి కలిగింది సుమతికి.


వేడినీళ్లు తోడి "మీకెందుకండీ ఈ శ్రమ? అవతల బోలెడుమంది పనివాళ్లుండగా?'' అన్నది సుమతి.

"భలేదానివే. ఏదో ఒక పని చేస్తుంటేనే గౌరవం. ఊరికే తిని కూర్చుంటే బాగుండదు'' అని వెర్రినవ్వు నవ్వాడు.

"మిమ్మల్ని ఇలా చూడలేకపోతున్నాను బాబూ. మీరెళ్లిపొండి. నాయనమ్మకి తగ్గగానే వచ్చేస్తాను'' అన్నది.

"నువ్వు లేకుండా తిరిగెళ్లనని చెప్పాగా? మీ నాయనమ్మకి తగ్గేదేమిటి? ఇక మనిషి సహాయం లేకుండా బతకలేదు. ఆమె పోయిందాకా అంతే'' అన్నాడు.


"అవేం మాటలండీ. ఎవరైనా వింటే ఏమనుకుంటారు?'' అన్నది అటూ



## డేన్సింగ్ రోబో 'అసిమో'

జపనీస్ కంపెనీ ప్రపంచంలో తయారుచేసిన మొట్టమొదటి రోబో 'అసిమో' అని తెల్సిందే. ఇప్పటికే కొన్ని వందల అసిమోలు మార్కెట్‌లో ఉన్నాయి. 52 కిలోల బరువు, 1.2 మీటర్ల పొడవైన అసిమో మనుష్యుల్లా మాట్లాడగలదు, మేడ మెట్లు ఎక్కగలదు, కొన్ని ఆఫీసుల్లో రిసెప్షనిస్టుగా, మరోచోట గైడ్‌గా కూడా పని చేస్తుంది. ఇటీవల మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో ఒక డేన్సింగ్ స్కూల్లో ఆడపిల్లలతో సమంగా డాన్సు కూడా చేసింది అసిమో!

-తటవర్తి



ఇటూ చూస్తూ.

"ఇందులో అనుకోవడానికి ఏముంది? ఉన్నమాటే. మీ నాయనమ్మ లేచి మామూలుగా తిరగ్గలగడం ఉత్తమాట. మా తాతకి కూడా ఇలానే పక్ష వాతం వచ్చింది. ఐదేళ్లు మంచంమీద ఉండి తీసుకునిపోయాడు" అన్నాడు శంకర్.

భర్త మాటలు మింగుడుపడలేదు సుమతికి.

'అంటే తను నాయనమ్మ పోయేదాకా సేవలు చేసూ ఉండాలా?' అను కుంది ఒక్కక్షణం.

'అమ్మో... అన్నేళ్లు సేవలు చేయడం తనవల్లకాదు. ఇప్పటికే తనకి విసుగ్గా ఉంది. నాయనమ్మని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేసాక వెళ్లిపోవాలి' అని ఆలోచించింది.

ముసలమ్మని ఇంటికి తీసుకువచ్చారు.

ఆమెను ఇంట్లో కాకుండా వెనుకవున్న స్టోర్‌రూమ్ బాగు చేయించి అందులో వుంచారు. ఎందుకంటే ఆమె దగ్గర దుర్వాసన... అని గొణుక్కు న్నారు.

"నాన్నా! నాయనమ్మని చూడ్డానికి ఎవర్నన్నా మనిషిని చూడు" అన్నది సుమతి తండ్రితో.

"ఇప్పుడు మనుషులెవరు దొరుకుతారమ్మా. చూద్దాం... ఐనా నువ్వు న్నావుగా? నువ్వెళ్లాక సంగతి" అన్నాడు శేషగిరి.

"నేను రెండ్రోజుల్లో వెళ్తా నాన్నా" అన్నది.

తల వూపాడు శేషగిరి.

★★★

సుమతి ప్రయాణ సన్నాహాలు చేస్తుండగా చిన్న మేనత్త పురుడుకని ఇంటికొచ్చింది. ఆమె ప్రయాణం వాయిదా పడింది.

మర్నాడు శంకర్ పేరున రిజిస్టర్ లెటర్ వచ్చింది. అది చదివి దీర్ఘంగా నిట్టూర్చాడు.

"ఏమిటండీ అది?" అని అడిగింది సుమతి.

"ఏముందీ? నా ఉద్యోగం ఊడింది" అన్నాడు.

ఆ మాట విన్న శేషగిరి "అల్లుడూ! బోడి ఉద్యోగం పోతే పోయిందిలే. మా వర్కర్లతోపాటు పనిపాటా చేస్తూ ఉండిపో. చేసేదేవుంది" అన్నాడు తేలిగ్గా.

తండ్రి ఆ మాట అనడం సుమతికి బాధనిపించింది.

'ఛీ... ఇదంతా తనవల్లే' అనుకుంది.

★★★

ఒకరోజు రాత్రి శంకర్ ఇంటికి రాలేదు.

"మీ బావ రాలేదేం?" అని అన్నని అడిగింది సుమతి.

"రాజస్థాన్ వెళ్లాడు" అన్నాడు శీను.

"రాజస్థానా? ఎందుకు?" ఆశ్చర్యపోతూ ప్రశ్నించింది సుమతి.

"సమయానికి క్లీనర్ ఎవ్వరూ దొరకలేదు. డ్రైవర్‌తోపాటుగా వెళ్లాడు" నిర్లక్ష్యంగా చెప్పాడు శీను.

సుమతికి కోపం వచ్చింది.

"మా ఆయన క్లీనర్‌లాగా కనిపిస్తున్నాడా మీకు? మెత్తమెత్తగా ఉన్నాడని లోకువైంది మీకు?"అని కేకలు పెట్టింది.

"అరుస్తావెందుకు? బావే వెళ్తానన్నాడు. తనకి లైట్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉందటగా? లారీలో తిరిగితే హెవీ వెహికిల్ లైసెన్స్ తేలిగ్గా వస్తుం దన్నాను."

"ఐతే మాత్రం మా ఆయన్ని క్లీనరుగా పంపిస్తావా?" అని కోపంగా అరిచింది సుమతి.

శేషగిరి అంతా విని "తప్పేముందమ్మా మన పని మనం చేసుకుంటే? మీ ఆయన బోడి ఉద్యోగం కన్నా తీసిపోయిందా? నేనూ ఒకప్పుడు క్లీనరుగా పని చేసినవాడినే. తర్వాత డ్రైవర్ అయ్యాను. చూస్తున్నావుగా పది లారీల ఓనర్నయ్యాను" అన్నాడు.

"అదంతా నాకు తెలీదు. మా ఆయన క్లీనర్ పని చేయడానికి ఒప్పుకోను" మొండిగా అన్నది.


"నువ్వేకదమ్మా మా ఆయన్ని బోడి ఉద్యోం, అణాకానీ నౌకరీ అనేదానివి. దానికంటే ఇదే నయం. ముందు ముందు డ్రైవర్ అవుతాడు" అన్నాడు శేషగిరి.

"అదంతా నాకిష్టంలేదు. మా అయనకి ఒక లారీ కొనిపెట్టు" అన్నది.



## విమలారామన్ అదృష్టం

'ఆప్తరక్షక' సినిమాతో కన్నడ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంటున్న విమలారామన్‌కి తాజాగా బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. అలనాటి చిత్రం 'ఆమ్రపాలి'ని దర్శకుడు అశుతోష్ గావ్రికర్ రీమేక్ చేయాలనుకుంటున్నాట్ట. 'ఆమ్రపాలి'గా వైజయంతిమాల నటించిందా చిత్రంలో. ఇప్పుడీ కొత్త ఆమ్రపాలిలో విమలారామన్‌ని ఎంపిక చేశాట్ట అశుతోష్. హీరోగా కండల వీరుడు సల్మాన్ ఖాన్ నటిస్తున్నాడు. లగాన్, జోదాఅక్బర్ చిత్రాల దర్శకుడు అశుతోష్ సినిమాలో నటించడం అంటే విమలారామన్ అదృష్టమనే చెప్పాలి.



"భలేదానివే. లారీ వ్యాపారం అందరికీ కలసిరాదు. ముందు డ్రైవర్‌గా తిరిగితే అనుభవం వస్తుంది. ఓనరవ్వడం ఆ తరువాత. అటూ ఇటూ ఐతే దివాలా తీస్తాడు'' అని హెచ్చరించాడు శేషగిరి.

"పోనీ ఏదైనా వ్యాపారం చూడు. అంతేకానీ ఈ క్లీనర్ పనికి మాత్రం నేనొప్పుకోను. ఎవరికైనా చెప్పుకోవాలన్నా సిగ్గుచేటు'' అని కళ్లొత్తుకుంది సుమతి.

"చూద్దాంలే... అయినా బంగారంలాంటి ఉద్యోగం వదులుకుని మీ ఆయన్ని ఇక్కడెవరు ఉండమన్నాడు? నాకు లేనిపోని తలనొప్పులు పెట్టారు'' అని విసుక్కున్నాడు శేషగిరి.

పదిహేనురోజుల తరువాత వచ్చాడు శంకర్.

భర్తని చూడగానే ఏడుపొచ్చింది సుమతికి. మనిషి నల్లబడి చిక్కిపోయి ఉన్నాడు.

★★★

ఆ రోజు పొద్దున్నే శంకర్ టిఫిన్ చేస్తుంటే వచ్చి డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నాడు శేషగిరి.

"అల్లుడూ! నీకోసం ఆర్టీసీ కాలనీలో మంచి బిజినెస్ చూసాను. తేలిగ్గా రోజూ వెయ్యి రూపాయలు సంపాదించొచ్చు ఎక్కువ కష్టపడకుండా'' అన్నాడు.

శంకర్ ఏమీ మాట్లాడకముందే సుమతి వచ్చి "ఏం బిజినెస్ నాన్నా'' అన్నది.

"చికెన్ సెంటరమ్మా. భీమారావు అని నాకు బాగా ఫ్రెండ్. దానిమీద బాగా సంపాదించాడు. హార్ట్ ఎటాక్‌వచ్చి మూలనపడ్డాడు. కొడుకులెవరూ అది నడపడానికి ఒప్పుకోవడంలేదు. అందుకని ఆ షాపుని అమ్మేస్తున్నాడు. ఆ షాపు మంచి సెంటర్‌లో వుందిలే. నీకు కట్నం కింద ఇచ్చిన డబ్బు బ్యాంకులో వేసుకున్నారుగా! అది తెచ్చిస్తే కొని పెడతాను'' చెప్పాడు శేషగిరి.

"చికెన్ సెంటరా? అంటే నేను కోళ్లు కోసి మాంసం అమ్ముకోవాలా?'' కోపంగా అన్నాడు శంకర్.

"తప్పేముంది?''

"నాకు రక్తం చూస్తే కళ్లు తిరుగుతాయి.అది నావల్లకాదు''

"బాగుంది. అటు క్లీనర్ పని చేయకా, ఇటు కోళ్లు కోయకా తేరగా కూర్చుని తిందామనుకుంటున్నారా?'' కోపంగా అన్నాడు శేషగిరి.

"నాకేం పట్టిందండీ మీ ఇంట్లో కూర్చుని తినడానికి. మీ అమ్మాయి గురించి వుంటున్నానుగానీ'' అన్నాడు శంకర్.

"ఏమండీ నా గురించి ఏం వుండొద్దు. పదండి మనం వెళ్లిపోదాం. అక్కడే ఏదో ఒక ఉద్యోగం చూసుకుందురుగానీ'' అన్నది సుమతి ఆవేశంగా వచ్చే ఏడుపును ఆపుకుంటూ.

"నీదే ఆలస్యం'' అన్నాడు శంకర్.

★★★

మర్నాడు ప్రయాణమవుతూ ఉండగా శేషగిరిని కలుసుకుని "వెళ్లొస్తా మామయ్యగారూ'' అన్నాడు శంకర్.

"నేను బాగా యాక్ట్ చేసానా అల్లుడుగారూ'' అన్నాడు శేషగిరి నవ్వుతూ.

"సూపర్! మీ అమ్మాయి అదంతా నిజమే అనుకుంటోంది. తనకి బాగా బుద్ధొచ్చింది. ఇక ఇప్పట్లో పుట్టింటికి రాదు'' అన్నాడు శంకర్ నవ్వుతూ.

ఆ రాత్రి నైట్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ వెళ్లిపోయారు ఇద్దరూ.

★★★

ఉదయమే లేచి స్నానం చేసి "సుమతీ! లంచ్ బాక్స్ రెడీ చేయి. ఆఫీసుకు వెళ్లాలి'' అన్నాడు.

"అదేంటీ? మీకు ఉద్యోగం పోయిందన్నారుగా?'' ఆశ్చర్యపోతూ అడిగింది సుమతి.

"లేదులే. ఇన్నాళ్లూ సెలవు పెట్టాను. బోడి ఉద్యోగం పోలేదులే'' అన్నాడు నవ్వుతూ.

"ఇంకెప్పుడూ మీది బోడి ఉద్యోగం అననండీ'' అని చెంపలు వేసుకుంది సుమతి.

★



## మనుష్యుల స్మగ్లింగ్

ఇండియా, పాకిస్తాన్‌ల నుంచి హాంకాంగ్‌కి దొంగతనంగా వలస వెళ్లే వాళ్లు ముందు చైనా చేరుతారట. బోర్డరు సిటీ సివాంగ్ నుంచి లావూ బోర్డరు ద్వారా హాంకాంగ్‌కి సరుకు రవాణా జరిగే లారీల్లో సూటుకేసుల్లో వాళ్లని స్మగ్లింగ్ చేస్తుంటారట. దీనికి చెక్‌పోస్టుల్లో గార్డులకి మనిషికి 300 డాలర్ల చొప్పున లంచమిస్తుంటారుట!

-తటవర్తి

